# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

శనివారం 19 సెప్టెంబర్ 2026


# లోకేష్ పర్యటనకు తరలిరండి

### రామగిరి పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు

### పార్టీ నేతలతో సమావేశం..కార్యక్రమంపై పలు సూచనలు



**రామగిరి సెప్టెంబర్ 18 సీమ వార్త.**

ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనకు పెద్ద ఎత్తున తరలి రావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత రామగిరి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ అతిథి భవనంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈనెల 22న నారా లోకేష్ రాప్తాడుతో పాటు - మిగతా3లో

# యువతకు బంగారు పునాదులు..!!







.....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

.....మాది జెన్ జీ పక్షపాతి ప్రభుత్వం.

2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం.

.....ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ.

.....ఈ ఏడాది 10,060కు పైగా పోస్టుల భర్తీకి నిర్ణయం.

.....పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగానే ఉద్యోగాల కల్పన.

.....యువత కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు.

.....నిరుద్యోగులను మోసగించిన జగన్.

...యువత లక్ష్యాలను సాధించాలి : మంత్రి సవిత.

..... పెనుకొండలో ఘనంగా 'యువత భవితకు భరోసా'

**పెనుకొండ సెప్టెంబర్ 18 సీమ వార్త.**

ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను జగన్ మోసగిస్తే, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూ రాష్ట్ర యువతకు బంగారు పునాదులు వేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తమది జెన్ జీ ప్రభుత్వమని, చదువుకున్న యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను ఏర్పాటు చేసి, అందులో నిరుద్యోగ యువతకు అవసరమయ్యే ఉద్యోగావకాశాలు, స్కిల్ పెంచుకునే వివరాలు పొందుపర్చామన్నారు. యువశక్తితో 2047 నాటికి ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని ధీమా వ్యక్తంచేశారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువత భవితకు భరోసా కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చదువులు పూర్తికాగానే యువతకు ఉద్యోగాలు లభించేలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. కేవలం రెండేళ్ల కాలంలో ఏపీకి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానికంగానే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకొంటున్నారని మంత్రి సవిత తెలిపారు.

**ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ**

యువతకు ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని మంత్రి సవిత తెలిపారు. ఈ ఏడాది 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్ ను మంత్రి లోకేశ్ విడుదల చేసిన విషయాన్ని గుర్తు - మిగతా3లో

# విద్యాశాఖ అమలుపై...

# సెంట్రల్ ఎడ్యుకేషన్ టీం టూర్..!!

.....కేంద్ర పాఠశాల విద్య మరియు అక్షరాస్యత శాఖ కార్యదర్శి జిల్లా పర్యటన విజయవంతం

....పుట్టపర్తి మోడల్ స్కూల్, కేజీబీవీలలో విద్యా ప్రమాణాలను పరిశీలించిన కేంద్ర కార్యదర్శి

....ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన, మౌలిక వసతులపై కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంతృప్తి



**పుట్టపర్తి , సెప్టెంబర్,18: సీమ వార్త.**

కేంద్ర ప్రభుత్వ పాఠశాల విద్య మరియు అక్షరాస్యత శాఖ కార్యదర్శి టి.కె. అనీల్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండల పర్యటన కార్యక్రమం శుక్రవారం అత్యంత విజయవంతంగా ముగిసింది. జిల్లాలో విద్యాశాఖ అమలు చేస్తున్న పలు వినూత్న కార్యక్రమాలు, డిజిటల్ బోధనా పద్ధతులు, మౌలిక వసతుల కల్పనను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఈ ఉన్నత స్థాయి పర్యటన నిర్వహించబడింది.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, రాష్ట్ర సమగ్ర శిక్ష ఉన్నతాధికారులు సమీపంలో ఉండి పాఠశాలల ప్రగతిని, విద్యార్థుల సమగ్ర వికాసానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.పుట్టపర్తి మండలం జాగరాజుపల్లిలోని ఏపీ మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు శివాలయం వీధిలోని మోడల్ ప్రైమరీ స్కూళ్లను కార్యదర్శి సందర్శించారు. పాఠశాలలకు విచ్చేసిన ఆయనకు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు - మిగతా3లో

# మైనారిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తాం..!!

.....సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో చేరేలా జిల్లా అధికార యంత్రాంగం పనిచేయాలి

.....ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్.

....అనంత అర్బన్ లో మైనారిటీలకి ప్రత్యేకంగా ఒక డిగ్రీ కాలేజ్, ఒక ఇంటర్మీడియట్ కాలేజ్ నిర్మించాలి.

.....కమిటీ సభ్యులు మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

.....జిల్లాలో మైనారిటీల సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.

.... అనంత లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.



**అనంతపురం, సెప్టెంబర్ 18 : సీమ వార్త.**

తమ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం కృషి చేస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న సామాన్యుడికి కూడా సమర్థవంతంగా చేరేలా జిల్లా అధికార యంత్రాంగం బలంగా - మిగతా3లో

# డెంగ్యూ నివారణ -- మనందరి బాధ్యత

**-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య**



**పులివెందుల సెప్టెంబర్ 18 (సీమ వార్త):**పులివెందుల అర్బన్ పరిధిలోని యర్రంరెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం 'ఫ్రైడే -- డ్రై డే' కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్త, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దోమల వృద్ధికి అనుకూల పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఇళ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే -- డ్రైడే' పాటించాలి ప్రతి శుక్రవారం ఇంటితో పాటు పరిసర ప్రాంతాల్లోని నీటి నిల్వలను పరిశీలించి, అవసరం లేని నీటిని తొలగించాలని సూచించారు. కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు, ఖాళీ డబ్బాలు, నీటి తొట్టెలు తదితర వాటిలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. నిల్వ నీటిలో దోమల లార్వాలు కనిపిస్తే వెంటనే వాటిని తొలగించి, పాత్రలను శుభ్రం చేయాలని సూచించారు. ప్రధాన నివారణ చర్యలు: నీటి నిల్వ పాత్రలను ఎల్లప్పుడూ మూతపెట్టి ఉంచాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. వారానికి ఒకసారి కూలర్లు, నీటి తొట్టెలు, ఇతర నీటి పాత్రలను పూర్తిగా శుభ్రం చేయాలి. దోమల నివారణకు దోమతెరలు, ఉపయోగించాలి. సాధ్యమైనంత వరకు ఇంటి తలుపులు, కిటికీలకు జాలీలు ఏర్పాటు చేసుకోవాలి. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, శరీర నొప్పులు, వాంతులు, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. వైద్యుల సూచన లేకుండా మందులు స్వయంగా వాడకూడదు. గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జ్వరం వంటి లక్షణాలు కనిపించినప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైతే వెంటనే వైద్యులను సూచించారు. దోమల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. ప్రతి కుటుంబం వారానికి ఒక రోజు పది నిమిషాలు కేటాయించి నీటి నిల్వలను పరిశీలిస్తే దోమల వృద్ధిని గణనీయంగా అరికట్టవచ్చు. డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత" అని సిద్దయ్య తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, శ్రీమతి ప్రశాంతి, ఆశా కార్యకర్త నాగేశ్వరీతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఐదేళ్లు ఏం చేశారు?
# ఇప్పుడు పోలవరంపై నీతులు చెబుతారా?

**టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి**

**పులివెందుల సెప్టెంబర్ 18 (సీమ వార్త):**ముఖ్యంగా నిన్న మాజీ ముఖ్యమంత్రి అయినటువంటి జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ చూశానని వాటర్ మీద, పోలవరం మీద అసలు ఆయనకు నిజంగా అవగాహన ఉండి మాట్లాడుతున్నారా అని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పని చేశారు, కచ్చితంగా అవగాహన ఉండే కేవలం రాజకీయ పార్టీల మీద బురదజల్లే కార్యక్రమం లాగా చేస్తున్నారన్నారు.?నిన్న ఆయన చెప్పింది ఏందంటే పోలవరం పూర్తి హైట్ 45.72 మీటర్లు అయితే, దాన్ని 41.15 మీటర్లకు చేయాలని ఈయనే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్వయంగా కేంద్ర పోలవరం అథారిటీకి లేఖ రాయడం జరిగింది.?ఈరోజు కేంద్రంతో ఒప్పుకొని 70 టీఎంసీల సామర్థ్యం తగ్గించారని, 30 వేల కోట్ల సెంట్రల్ ఫండ్ నిలిచిపోయిందని ఆరోపణలు చేస్తున్నారు. తన హయాంలోనే ఈ తప్పు జరిగిందని తెలిసి కూడా ఈ రకమైన దుష్ప్రచారం చేస్తున్నారు. ?41.15 మీటర్లకే చేయండి చాలు అని స్వయంగా ఈయనే రాసిన లెటర్ కాపీలు, ప్రింట్ అవుట్లు అన్నీ నా దగ్గర ఉన్నాయి. అసెంబ్లీలో చర్చ వచ్చినప్పుడు కూడా ఫేజ్-1 కింద మాత్రమే 41.15 పెట్టామని, ఫేజ్-2 లో 45.72 పెడతామని కవరింగ్ చేసుకున్నారు. ?ఐదేళ్లలో 2% నుంచి 3% పోలవరం పనులు పూర్తి చేసిన జగన్ రెడ్డి గారికి పోలవరం గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు పోలవరం నుంచి నీళ్లు ఇవ్వడం, వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించడం చూసి ఓర్వలేక ఈ దుష్ప్రచారం చేస్తున్నారు.?శ్రీశైలానికి 2 లక్షల నుంచి 2.5 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడు పోతిరెడ్డిపాడు నుంచి 10 వేల క్యూసెక్కులు డ్రా చేసి గండికోటకు ఎందుకు పెట్టలేదని అంటున్నారు. శ్రీశైలం ఏమైనా మన సొంత ఆస్తా? అక్కడ కృష్ణా బోర్డు అనేది ఉంది. ఎంత వాటా ఇవ్వాలి, ఎంత సామర్థ్యం ఉండాలి, నాగార్జున సాగర్‌కు ఎంత వదలాలనేది బోర్డు నిర్ణయిస్తుంది.?పోతిరెడ్డిపాడు నికర జలాల మీద ఆధారపడి కాదు, మిగులు జలాల ఆధారంగా వరద వచ్చినప్పుడు మాత్రమే వాడుకోవాలి. ఆ విషయం కూడా తెలియకుండా రాయలసీమ రైతులను రెచ్చగొడుతూ జలదీక్షలు చేయాలని లీడర్లను పురిగొల్పుతున్నారు.? మరోపక్క ఎంపీ అవినాష్ రెడ్డి సమస్య చెప్తాడు, ఆయనే సమాధానం చెప్తాడు. అధికారిక డేటా ప్రకారం చిత్రావతిలో వచ్చే వర్షాకాలం వరకు తాగునీటి అవసరాలకు 3.9 టీఎంసీలు అవసరమని ఇంజనీర్లు రిపోర్టు ఇచ్చి జీవో కూడా ఇచ్చారు.?పైడిపాలెంలో ఎలాంటి డ్రింకింగ్ వాటర్ స్కీమ్ లేదు కాబట్టి గండికోట నుంచి నీళ్లు ఇచ్చి చెరువులు నింపుతూ మేనేజ్ చేస్తున్నాం. కానీ చిత్రావతిలో ప్రస్తుత స్టోరేజ్ 3.4 టీఎంసీలే ఉంది. తాగునీటి అవసరాలకు 3.9 టీఎంసీలు కావాలి. ?ఎక్కడైనా నీటి కేటాయింపుల్లో మొదటి ప్రాధాన్యత తాగునీటికి, రెండో ప్రాధాన్యత సాగునీటికి, మూడో ప్రాధాన్యత పారిశ్రామిక రంగానికి ఇవ్వాలి. ఏదైనా విపత్తు లేదా సమస్య వచ్చినప్పుడు రైతులను ఆదుకోవాలి గానీ రాజకీయాల కోసం రెచ్చగొట్టకూడదు. ?మీరు నిజంగా ప్రాంత రైతుల ప్రయోజనాలే ముఖ్యం అనుకుంటే రండి, సీబీఆర్ గేట్లు ఎత్తుదాం, లింగాల కెనాల్‌కు నీళ్లు వదులుదాం. కానీ భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే మీరే బాధ్యత వహిస్తారా? ?ఒక దెబ్బ పడితే నాలుగు దెబ్బలు కొడతామని మాట్లాడుతున్నారు. వాళ్ళు పాలిటిక్స్‌లోకి వచ్చినప్పటి నుంచి చేసిన తప్పులను బట్టి మేము అలాగే ఆలోచిస్తే జీవితకాలం కొట్టే పనే ఉంటుంది. మమ్మల్ని దండుపాళ్యం బ్యాచ్ అంటారా? గతంలో మీ బ్యాచ్‌లు ఏమైనా రిటైర్మెంట్ తీసుకున్నాయా??అవినాష్ రెడ్డి వద్ద పీఏ అని చెప్పుకునే రాఘవరెడ్డి నిర్వాకాలపై నిన్ననే ఎస్పీ గారికి ఫిర్యాదు చేశాం. అంబకపల్లెకు చెందిన పక్కీరారెడ్డి అనే 38 ఏళ్ల వ్యక్తి గత నాలుగేళ్లుగా మిస్సింగ్ అయ్యాడు. ఆ తర్వాత ఒక చెరువులో గొలుసులతో రాళ్లు కట్టిన శవం దొరికింది. ?డీఎన్ఏ పరీక్షల్లో సైతం వేరే డీఎన్ఏ వచ్చేలా మేనేజ్ చేశారు. పక్కీరారెడ్డి మాయమయ్యే ముందు రాఘవ తమ్ముడితో గొడవ జరిగింది. ఈ కేసుపై ప్రత్యేకమైన సిట్ (సిట్) వేయించి నిజాలు వెలికితీయాలని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లాం. ?గతంలో మున్సిపాలిటీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో




ప్రజాస్వామ్యాన్ని ఎలా ఖూనీ చేశారో చూశాం. సింహాద్రిపురంలో నామినేషన్ ఫారాలు చించేసి బలవంతపు ఏకగ్రీవాలు చేసుకున్నారు.?అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలు కాకపోతే సంగతి చూస్తామని సజ్జల రామకృష్ణారెడ్డి బెదిరించారు. ఇప్పుడు అధికారం పోయాక ఎవరైనా ఏకగ్రీవం చేసుకుంటే టికెట్ ఇవ్వబోమని జగన్ అంటున్నారు. చిన్న పోస్టులని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారు.?ఎన్నికలు జరగకముందే పోలీసులు, దండుపాళ్యం బ్యాచ్ అని ఆరోపణలు చేస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి టీడీపీ అభ్యర్థి పేరు కూడా దాదాపు ఫైనలైజ్ అయ్యింది, త్వరలోనే ప్రకటిస్తాం. ?పులివెందులలో గతంలో నామినేషన్లు కూడా వేయనీయకుండా అహంభావంతో ఏకగ్రీవాలు చేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ చేస్తాం.?పులివెందుల ప్రజలు ఎన్నో ఏళ్లుగా వారి పాలన చూశారు, అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈసారి తెలుగుదేశం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, పులివెందుల మున్సిపాలిటీని తప్పకుండా కైవసం చేసుకుంటామని దీమా వ్యక్తం చేశారు

## యోగివేమన ఆలయంలో వైభవంగా గణనాధుని రథయాత్ర...

**ఆకట్టుకున్న యువతుల నృత్య ప్రదర్శన**
**కేరింతలు కొట్టిన యువకులు**
**భక్తి పాటలకు పరవశించిన భక్తులు**
**వేమన ఆలయం నుంచి కొనసాగిన శోభాయాత్ర**
**ఉుది వీడ్కోలు పలికిన భక్తులు**



**గాండ్లపెంట, సెప్టెంబర్ 18 సీమవార్త.....** యువతుల నృత్య ప్రదర్శన, ఆకట్టుకున్న కేరళ వాయిద్యాలు, యువకుల కేరింతల నడుమ శుక్రవారం మండలంలోని కటారుపల్లి వేమన ఆలయం నుంచి ప్రారంభమైన గణనాధుని శోభాయాత్ర వైభవంగా ముందుకు సాగింది. మండలములోని కటారుపల్లి యోగివేమన సన్నిధి నందు ఇక్కడి ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో బలరాముడి రూపంలో ఏర్పాటుచేసిన గణనాథుడు ఐదు రోజులపాటు పూజలు అందుకున్నారు. అనంతరం శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం పార్వతీ తనయుడిని ప్రత్యేక వాహనంలో నిమజ్జనం కోసం ఏర్పాటు చేశారు. అనంతరం కటారు పల్లి వేమన ఆలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్రకు గ్రామస్తులు, పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ రథయాత్ర ముందు తాడిపత్రి కి చెందిన వందన నాట్య కళా బృందం యువతులు భక్తి పాటలకు నృత్యం చేశారు. వివిధ రకాల భంగిమలతో ఇక్కడివారిని తన నాట్య కళా ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా శ్రీ గణనాయక.. వినాయక కొలిచెదమయ్యా.. ముందుగా నిన్నే అనే భక్తి పాటకు అద్భుతంగా నృత్యం చేసి చూపరులను కనువిందుపరిచారు. అలాగే గణపయ్యా.. గణపయ్య ఓ ముద్దుల గణపయ్యా.. నిన్నే కొలిచెదమయ్యా అంటూ భక్తి పాటలకు విభిన్న రూపాల్లో నాట్యం చేశారు. అంతేకాకుండా రథయాత్ర ముందు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ యువకులు ముందుకు సాగారు. యువతీ యువకులు పెద్ద ఎత్తున రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ రథయాత్ర ముందు ఏర్పాటుచేసిన కేరళ వాయిద్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కటారు పల్లి నుంచి కదిరి సమీపంలోని విఠలరాయుని చెరువు వరకు దాదాపు పది కిలోమీటర్లు మేర గణనాధుని రథయాత్ర కొనసాగింది. అనంతరం సాయంత్రం విఠలరాయిని చెరువులో బొజ్జ గణపయ్యను భక్తులు నిమజ్జనం చేశారు. ఈ క్రమంలో పార్వతీ తనయుడికి భక్తులు తుది వీడ్కోలు పలికారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గణనాధుని రథయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సుమతి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదాన

**యాడికి సెప్టెంబర్ 18 ( సీమ వార్త )**
యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో దేవాన్సు పుట్టినరోజు శుభ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు మారుతి ప్రసాద్ (సెల్ పాయింట్)భార్య కుమారుడు దేవాన్ష్ 11వ పుట్టినరోజు శుభ సందర్భంగా వారి కుమారునికి ఆశీస్సులు కావాలని పెద్దలకు అన్నదానం చేయాలని వారు కోరుకున్నారు కోరుకున్నట్టుగానే అగాపే ఆశ్రమంలోని వృద్ధులకు నిరాశ్రయులకు అన్నదానం చేశారు ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా ఆ కుమారునికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు





## శేష వాహనంపై శ్రీ రంగనాథ స్వామి



**పులివెందుల సెప్టెంబర్ 18 (సీమ వార్త):** పులివెందుల పట్టణంలో శ్రీరంగనాథ స్వామి వారి నూలు పూజ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారు శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత కొలువుతీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ, నరసింహస్వామి, ఫణి శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం స్వామివారికి యధావిధిగా అభిషేకాలు ప్రత్యేక పూజలు మూలవిరాట్కు నిర్వహించారు. శేష వాహనంపై కొలువుతీరిన స్వామివారిని ఆలయ ఈవో కొట్టే రమణ, ఆలయ సిబ్బంది పురుషోత్తం, విజయ్ ,శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు, ట్రస్టు ప్రతినిధులు తొలిసాకు సురేష్, ఆలమూరు రమేష్ తదితరులు దర్శించుకున్నారు. ఉబయదారులు, భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అవినాష్ రెడ్డిని విమర్శించే హక్కు బీటెక్ రవికి లేదు



**పులివెందుల సెప్టెంబర్ 18 (సీమ వార్త):** కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని విమర్శించే హక్కు బిటెక్ రవికి లేదని వైసీపీ నాయకులు స్పష్టం చేశారు. పులివెందుల పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నేత చంద్రమౌళి మాట్లాడుతూ చీటికిమాటికి బీటెక్ రవి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తారంటూ యంగ్యంగా వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. 2005లో తొలిసారిగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 26 వార్డులను అప్పటి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన విషయాన్ని బిటెక్ రవి గుర్తుంచుకోవాలన్నారు. మాజీ కౌన్సిలర్ కిషోర్ మాట్లాడుతూ పులివెందుల మెడికల్ కళాశాలకు సంబంధించి కేటాయించిన 50 సీట్లను చంద్రబాబు వద్దంటూ లేఖ రాయడం దుర్మార్గమన్నారు. కూటమి అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్న ఇంతవరకు అంగుళం కూడా అభివృద్ధి జరగలేదన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను కూడా పూర్తి చేయలేని స్థితిలో కూటమి నాయకులు ఉన్నారని విమర్శించారు. మాజీ కౌన్సిలర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ వైయస్ అవినాష్ రెడ్డి పై దండుపాళ్యం బ్యాచ్ అంటూ బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. ముమ్మాటికి దండుపాళ్యం బ్యాచ్ బీటెక్ రవిదేనని ఆమె తిప్పి కొట్టారు. చంద్రబాబు నాయుడు మెప్పుకోసం ఇలా వైయస్ కుటుంబ సభ్యులపై అసంబద్ధ ఆరోపణలు చేయడం బీటెక్ రవికి మంచిది కాదని హితవు పలికారు

## నల్లమాడలో ఘనంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి 74 వ జన్మదిన వేడుకలు



**నల్లమాడ: సెప్టెంబర్ 18 (సీమ వార్త):** మండల కేంద్రంలోని టిడిపి నాయకుడు మైలే రామచంద్ర ఇంటి వద్ద మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి 74 వ జన్మదిన వేడుకలను శుక్రవారం తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ... మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజా సంక్షేమమే తన ఊపిరిగా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నవ శకానికి బాటలు వేస్తున్నరన్నారు. అదేవిధంగా మానవతా మూర్తిగా విద్యావేత్తగా ప్రజా సేవకునిగా ఎందరో జీవితాలలో వెలుగు నింపిన గొప్ప సేవ మూర్తిగా అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. అయితే మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ..నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు.అంతేకాక ఆయన మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు భగవాన్ శ్రీ సత్య సాయి బాబాను కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పఠాన్ బాబావలి,పుట్ల రవీంద్ర, నరసింహులు,అరవింద్ బాబు,నాగే నాయక్, గంధోడి శ్రీరాములు,మైలే రామచంద్ర,చంద్రారెడ్డి, డీలర్లు సురేందర్ రెడ్డి, నరసింహులు,కనుముక్కల లక్ష్మన్న,మణి కుమారి,మైలే మల్లికార్జున,గంగులప్ప,డి. కేశవ,ఫీల్డ్ అసిస్టెంట్లు వలం కృష్ణయ్య,సూరి, సూర్యనారాయణ, త్రిమూర్తి,చిన్నబాబు, జనసేన మండల కన్వీనర్ బడిశం మహేష్,బిజెపి రమేష్.కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## ఇంటింటి నుంచి తెచ్చిన తడి, పొడి చెత్త వేరు చేయడంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం....




**గాండ్లపెంట సెప్టెంబరు 18 సీమ వార్త....** మండల కేంద్రంలో స్వచ్ఛతే--హి--సేవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు స్వచ్ఛభారత్, పరిసరాల పరిశుభ్రతపై శుక్రవారం ఎంపీడీవో రామకృష్ణ చెత్త శుద్ధి కేంద్రం వద్ద నిర్వహించిన ఇంటింటి నుంచి తెచ్చిన తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించే విధానం, వాటిని సక్రమంగా నిర్వహించే పద్ధతులను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చిన్న చిన్న వయసు నుంచి విద్యార్థు లలో పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తే వారి ద్వారా కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల్లోనూ చైతన్యం తీసుకురావచ్చన్నారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్త కుండీలలో వేయాలన్నారు. అదేవిధంగా మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు స్వయంగా పరిశుభ్రత పాటించడంతో పాటు తమ ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో వివో ఆర్ డి సునీత, ఇలియాజ్, ఆదర్శ, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**యాడికి సెప్టెంబర్ 18 ( సీమ వార్త )** స్వచ్ఛతా హి సేవా 2026లో భాగంగా మండల కేంద్రమైన యాడికి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా యాడికి మేజర్ పంచాయతీ ఈ.వో. గీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవలో భాగంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు పాఠశాల ఆవరణతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు విద్యార్థులు భోజన సమయంలో చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సురక్షితమైన త్రాగునీటిని తీసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు కార్యక్రమంలో భాగంగా పాఠశాలఆవరణం నందు స్వచ్ఛరథం వాహనం పెట్టి స్వచ్ఛరథం యొక్క ఉపయోగాలను స్వచ్ఛరథం ఆపరేటర్ చాంద్ బాషా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అనంతరం పాఠశాలలోని పాత పుస్తకాలు స్వచ్ఛ రథం వారు తీసుకొని వాటికి బదులుగా విద్యార్థిని విద్యార్థులకు పెన్సిల్లు బుక్కులు అందజేసినారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాల సిబ్బంది సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## జాతీయ క్విజ్ ఫైనల్స్‌కు ఆర్.కే. వ్యాలీ విద్యార్థులు!


ఐఐఎం ఇండోర్‌లో 'ప్రజ్ఞ--ది బిజినెస్ క్విజ్'కు ౹జూూవీ 7 ఎంపిక



**వేంపల్లె, సెప్టెంబర్ 18, సీమవార్త :** ఐఐఎం ఇండోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అథర్వ రణభూమి--2026'లో భాగంగా జరుగుతున్న 'ప్రజ్ఞ--ది బిజినెస్ క్విజ్' జాతీయ స్థాయి ఫైనల్స్‌కు ఆర్.కే. వ్యాలీకి చెందిన ౹జూూవీ 7 ఎంపికైనట్లు ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 500కు పైగా బృందాలు నమోదు చేసుకున్న ఈ పోటీలో ప్రాథమిక దశను అధిగమించి ఫైనల్స్‌కు అర్హత సాధించారన్నారు. బృంద సభ్యులు శ్రీ చక్రారెడ్డి, సి.శ్రీజారెడ్డి. అక్టోబరు 30 నుంచి నవంబరు 1 వరకు ఐఐఎం ఇండోర్‌లో జరిగే ఆఫ్‌లైన్ ఫైనల్స్‌లో దేశవ్యాప్తంగా ఎంపికైన బృందాలతో వీరు పోటీపడనున్నారని వెల్లడించారు. విద్యార్థులను ఆర్.కే. వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ +. విజయ ప్రకాశ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా.ౢా. రవి కుమార్, డీన్ ఆఫ్ అకడమిక్స్ ఐ. రమేష్ కైలాష్, డా. కొణప్ప, డా. భాస్కరయ్య అభినందించారు.

## జూటూరు కాలనీలో తాగునీటి కష్టాలు..

రంగంలోకి దిగిన మున్సిపల్ అధికారులు



**తాడిపత్రి, సెప్టెంబర్ 18 సీమ వార్త:** తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి ఆదేశాలతో నందలపాడులోని జూటూరు కాలనీలో తాగునీటి సమస్యపై అధికారులు శుక్రవారం పరిశీలించారు. కుళాయి నీటికి గత కొన్ని రోజులుగా దుర్వాసన వస్తోందని, తాగడానికి పనికిరాకుండా ఉందని స్థానికులు ఫిర్యాదు చేశారు. వాసన నీటితో పిల్లలు, వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి దృష్టికి వెళ్లగానే వెంటనే స్పందించి అధికారులను కాలనీకి పంపించారు. మున్సిపల్ డీఈ రాంప్రసాద్ రెడ్డి, ఏఈ తేజ, మాజీ కౌన్సిలర్ విజయకుమార్, పపావురాల శీనయ్య, పాస్టర్ యోషేబ్, సూరి కాలనీలోని వార్డంతా పర్యటించి పైప్ లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పైప్ లైన్ లీకేజీ కారణంగా డ్రైనేజీ నీరు కలవడం వల్లే వాసన వస్తోందని గుర్తించామని, రెండు రోజుల్లో సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

## గణనాథునికి ఘన వీడ్కోలు.. వైభవంగా సాగిన వినాయక శోభయాత్ర





**తాడిపత్రి, సెప్టెంబర్ 18 సీమ వార్త** తాడిపత్రి పట్టణంలో వినాయక నిమజ్జన శోభయాత్ర వైభవంగా సాగింది. పట్టణంలోని వివిధ మండపాల్లో కొలువుదీరిన 200కు పైగా వినాయక విగ్రహాలకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. తాడిపత్రి తహసీల్దార్ రవిచంద్ర, టౌన్ సీఐ ఆరోహన రావు శోభయాత్రను పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో బీజేపీ, ఆర్ ఎస్ ఎస్, వివిధ హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. శోభయాత్ర పట్టణంలోని పుట్లూరు రోడ్ సర్కిల్ , అశోక్ పిల్లర్ సర్కిల్, మెయిన్ బజార్ మీదుగా సాగింది. డీజే సౌండ్స్, కోలాటాలు, "గణపతి బప్పా మోరియా" నినాదాలతో పట్టణం మార్మోగింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అరకొర నీళ్లలోనే నిమజ్జనం అనంతరం విగ్రహాలను మండలంలోని ఎర్రగుంట్లపల్లి కుంటలో నిమజ్జనం చేశారు. అయితే వర్షాలు లేక కుంటలో మోకాలి లోతు నీళ్లు కూడా లేకపోవడంతో నిమజ్జనం అరకొరగా సాగింది. విగ్రహాలు నీళ్లలో మునగక బురదలోనే ఉండిపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు వినాయక చవితి సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తి పాటలు, నృత్య ప్రదర్శనలతో మైదానం సందడిగా మారింది.

## మాజీమంత్రి...పల్లె రఘునాథ రెడ్డి సేవలు మరవలేనివి

పల్లె జన్మదినం సందర్భంగా

రోగులకు పాలు,బెడ్లు పంపిణీ



**ఓబులదేవరచెరువు (సెప్టెంబర్19)సీమవార్త:** మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి రాజకీయంగా, వ్యక్తిగతంగా ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని పలువురు వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వడ్డెర సేవా సంఘం నాయకులు ఈ. ఆంజనేయులు నాయకులు శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మస్తానమ్మ ఇతర నాయకులు గంగులప్పా, వెంకటనారాయణ, విజయ్ కుమార్, వెంకటనారాయణ,డి శ్రీనివాసులు,ఎం ఆంజనేయులు, మోహన్ కుమార్, తదితరులు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు,బెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పల్లె రఘునాథ్ రెడ్డి తన జీవితంలో ప్రజలకు ఎన్నో సేవలు, సహాయాలు చేశారన్నారు.అంతటి మహనీయ గొప్ప వ్యక్తి ని ఆదర్శంగా తీసుకొని వడ్డెర సేవా సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆయన బాటలో నడుస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ భాను ప్రకాష్,వైద్య సిబ్బంది తోపాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం.



**పావగడ : సెప్టెంబర్ 18 సీమ వార్త.** పావగడ:: పట్టణంలోని ఎస్ ఎస్ కే రంగమందిరంలో శుక్రవారం తాలూకా ప్రైవేట్ పాఠశాలల విద్యా సంస్థల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం మరియు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రదానోత్సవంలో పట్టణంలోని శారదా విద్యాపీఠ పాఠశాల సైన్స్ టీచర్ ప్రియాంక మరియు వివేక విద్యా పాఠశాల సోషల్ సైన్స్ టీచర్ పద్మావతికి ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డు ఇచ్చి సత్కరించారు.

## పీహెచ్‌సీని సందర్శించిన విద్యార్థులు



**టి. సుండుపల్లె సెప్టెంబర్ 18సీమ వార్త** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఒకేషనల్ విద్యార్థులు శుక్రవారం సుండుపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లు రమణ, అమర్‌నాథ్, నిర్మలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు హరికుమార్ విద్యార్థులతో కలిసి ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ దిలీప్ గుప్తా, ఫార్మసిస్ట్ నటేష్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, మండల ప్రజలకు అందిస్తున్న సేవల గురించి విద్యార్థులకు వివరించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను ఉచితంగా పొందవచ్చని డాక్టర్ దిలీప్ గుప్తా తెలిపారు. విద్యార్థులు ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వైద్య సేవలపై అవగాహన కల్పించారు.

## నేడు సత్య సాయి జిల్లా కలెక్టర్ అమరాపురం రాక

**అమరాపురం సెప్టెంబర్ 18 సీమవార్త** మండల కేంద్రమైన అమరాపురం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో ఉన్న శ్రీ రామరెడ్డి త్రాగునీటి పథకం పంప్ హౌస్ వద్ద నూతనంగా ప్రభుత్వం ఢిల్లీ నుండి 50 లక్షల రూపాయలు వెచ్చించి తీసుకుని వచ్చిన ఇంజన్ తో పాటు మోటర్ పంపులను తీసుకొని వచ్చి అమర్చడంతో ప్రారంభించడానికి సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ శనివారం ఉదయం విచ్చేసే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన పాత మోడల్ ఇంజన్ మరమ్మతుకు నోచుకోకపోవడంతో కొత్త మోడల్ తో కూడిన మోడల్ ఇంజన్ మరియు మోటార్ పంపులను శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి పథకం పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసినట్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తెలిపారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ శనివారం విచ్చేస్తున్న తరుణంలో ఇంజన్ అమర్చే పనులను వేగవంతంగా పూర్తి చేసినట్లు సమాచారం.

## క్షమించు స్వామీ.. నీళ్లు లేవు.. ఎండిన చెరువులోనే గణపయ్యకు వీడ్కోలు



**తాడిపత్రి సెప్టెంబర్ 18 సీమ వార్త:** రాయలసీమలో నీటి కష్టాలు చివరకు దేవుడికి కూడా తప్పలేదు. దేవుడికే నీటి కష్టం వచ్చిందంటే సామాన్యుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అనంతపురం జిల్లా పుట్లూరు మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ప్రధాన చెరువు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు లేక పూర్తిగా ఎండిపోయి బీటలు వారింది. గత మూడు నెలలుగా ఒక్క మంచి వర్షం కూడా కురవకపోవడంతో చెరువులో చుక్క నీరు కూడా లేదు. వినాయక చవితి ఉత్సవాల చివరి రోజు కావడంతో భక్తులు గణనాథులను నిమజ్జనం చేయడానికి చెరువు వద్దకు తీసుకువచ్చారు. అయితే అక్కడ నీళ్లు లేకపోవడంతో ఏం చేయాలో తెలియక కన్నీరు పెట్టుకున్నారు. "నీళ్లు లేని చెరువులో నిమజ్జనం చేస్తున్నాం స్వామీ.. మమ్మల్ని క్షమించు స్వామీ" అంటూ వేడుకుంటూ కొన్ని వినాయక విగ్రహాలను చెరువు గట్టుపైనే ఉంచి, మరికొన్నింటిని ఎండిపోయిన చెరువు మధ్యలో వదిలిపెట్టి వెళ్లారు. నిమజ్జనం అంటే నీళ్లలో వదలడం.. కానీ ఇక్కడ ఎండినచెరువు లో వదలడం చూసి ప్రతి ఒక్కరూ ఆవేదన చెందారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు మాట్లాడుతూ.. వర్షాలు లేక పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయామని, ఇప్పుడు దేవుడి నిమజ్జనానికి కూడా నీళ్లు లేకుండా పోయాయని వాపోయారు. హెచ్ యల్ సి కాలువ ద్వారా పుట్లూరు మండలంలోని చెరువులకు నీళ్లు నింపాలని చాలా సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చెరువులకు నీళ్లు నింపడంతో పాటు, దేవుడు కరుణించి వర్షం కురిపించాలని రైతులు, భక్తులు కోరుతున్నారు.

## చిన్నారుల ఎదుగుదలపై అవగాహన.

....గోరంట్ల సచివాలయం 2 అవగాహన కార్యక్రమాలు.

.... పాల్గొన్నారు ఈ ఓ ఆర్ డి రామకృష్ణ, సూపర్వైజర్ శంకరమ్మ.



**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త** బాల్యవివాహాల నిరోధక కమిటీలకు అవగాహన కార్యక్రమ సమావేశాలు పట్టణంలోని రెండవ సచివాలయంలో ఐసిడిఎస్ అధికారులు నిర్వహించారు. గోరంట్ల సచివాలయం -2 లో తొమ్మిదవ జాతీయ పోషణ సందర్భంగా 18వ తేదీ నిర్వహించాల్సిన కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో వేడి భోజనం గురించి తల్లులకు అవగాహన అంగన్వాడి కేంద్రంలో తాజాగా వేడి భోజనం మరియు అవగాహన సందేశం మీ చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు వారి మానసిక ,శారీరక, మరియు సామాజిక అభివృద్ధి ప్రీస్కూల్ విద్య ఎంతో అవసరం. అందువల్ల అవగాహన 3-6 సంవత్సరాల పిల్లలను ప్రతిరోజుఅంగన్వాడీ కేంద్రానికి పంపించవలనని అవగాహన ఇవ్వడం జరిగింది. ఇంట్లో కూడా ఆకుకూరలు కూరగాయలు, పప్పులు చిరుధాన్యాలు, వంటి ఆహార పదార్థాలు ఇవ్వాలి. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం పరిశుభ్రత పాటించటం అలవాటు చేయాలి. గుడ్డు, పాలు మరియు ఇతర పోషకాహార పదార్థాలను పిల్లలకు క్రమం తప్పకుండా అందించాలి. పిల్లల తల్లులు అంగన్వాడీ కార్యకర్తతో నిరంతరం సంప్రదిస్తూ పిల్లల ఎదుగుదల ,హాజరు మరియు అభివృద్ధిని తెలుసుకోవాలి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ రూప, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, ఎమ్మెస్ కే లక్ష్మి, చంద్రసేన, జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ శివలత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నుండి కౌన్సిలర్ రాజేష్, అంగన్వాడి వర్కర్స్ నూర్జహాన్, గాయత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

GENERAL NEWS

శనివారం 19 సెప్టెంబర్ 2026

సీమ వార్త
తెలుగు దినపత్రిక

## గోరంట్ల జనానికి....నీటి సమస్య పరిష్కారానికై చర్యలు.

.... విరివిగా బోర్లు వేయండి... ఫలితం దక్కకపోతే ట్యాంకర్ల ద్వారా నీళ్లు ఇవ్వండి

.... పట్టణ చివారు ప్రాంతాల్లో పర్యటించిన... మండల కన్వీనర్ టీం.ఖ



**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త** గోరంట్ల పట్టణ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకూడదని వెంటనే కావలసిన చేపట్టాల్సిన చర్యలపై దృష్టి సాధించాలని మంత్రి సవితమ్మ మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరికి ఆదేశించడంతో ఆయన స్థానిక టిడిపి నాయకులను వెంటబెట్టుకొని పట్టణ చివర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణ చివరలోని కసిరెడ్డిపల్లి, మరియు కాలేజీ ప్రాంతం, తాసిల్దార్ కార్యాలయం ఏరియా, పెద్ద చెరువు ప్రాంతాల్లో పర్యటించి అయా ప్రాంతాల్లో నూతన బోర్లు వేయడానికి గల అవకాశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి మాట్లాడుతూ మంత్రి సవితమ్మ ఆదేశాలతో పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పట్టణ చివర ప్రాంతాల్లో నూతన బోర్లు వేయడానికి ప్రయత్నిస్తున్నామని అందుకోసం శనివారం జియాలజిస్ట్ రాబోతున్నాడని తెలిపారు. వేయబోవు నూతన బోర్ల ద్వారా నీరు సమృద్ధిగా రాకపోతే పట్టణంలో ట్యాంకర్ల ద్వారానే ప్రజలకు నీరు అందించాలని మంత్రి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంపీడీవో కమలాబాయి,నిమ్మల శ్రీధర్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, పాయల రమణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవీంద్ర నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, మేకల జయరాం, బిజెపి నేత శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కార్యక్రమం వివరాలు



**మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త** శాసనసభ్యులు, టి.టి.డి బోర్డు సభ్యులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు , మాజీ శాసన మండలి సభ్యులు, రాష్ట్ర టి.డి.పి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి శనివారం 19-09-2026 వ తేదీ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పాల్గొంటారని కన్వీనర్లు నాగరాజు, ఈరన్న, తిప్పే స్వామి, లక్ష్మీ నర్సప్ప, నాగరాజు తెలిపారు. మధ్యాహ్నం 12.00 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ నందు పాల్గొనడం జరుగుతుంది .మధ్యాహ్నం 12.30 గంటలకు మడకశిర మున్సిపాలిటీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ లతోపాటు హిందూపురం పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ తరపున స్థానిక ఎన్నికల ఇన్చార్జి గారైన సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొనడం జరుగుతుంది.మధ్యాహ్నం 02.00 గంటలకు మడకశిర నియోజకవర్గస్థాయి (5 మండలాల వ్యాప్తంగా ఉన్న) నాయకులతో నిర్వహించనున్న ప్రత్యేక సమావేశంలో పాల్గొనడం జరుగుతుంది అని సింగల్ ప్రింట్ అధ్యక్షులు నరేష్ కన్నా, దాసిరెడ్డి, కుమారస్వామి, గణేష్, మద్దనకుంటప్ప తెలిపారు.

## రిటైర్డ్ పి.ఈ.టి గోవర్ధన్ గౌడ్ ఆకస్మిక మృతి

సంతాపం తెలిపిన పాఠశాల ఉపాధ్యాయ సంఘం నాయకులు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 18 సీమవార్త :** పట్టణంలోని కొత్తపేటలో గల ఎస్ పి సి ఎస్ ప్రభుత్వ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో కోషిని గోవర్ధన్ గౌడ్ పి ఈ టి గా విధులు కొనసాగించి, రిటైర్డ్ అయ్యారు. అనంతరం కొద్ది రోజులుగా ఊపిరితిత్తుల సమస్యతో వారు అనారోగ్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు గోవర్ధన్ గౌడ్ ని బెంగళూరులోని సెయింట్ జాన్స్ హాస్పిటల్ లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని కుమారులు తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహం అయిన ధర్మారంలోని యాదవ వీధిలో గల వారి ఇంటికి పట్టణంలోని మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, రిటైర్డ్ టీచర్స్, ఎంఈఓ లు, హెడ్మాస్టర్లు, కుటుంబ బంధుమిత్రులు చేరుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడుతూ, గోవర్ధన్ గౌడ్ మృతి తీరని లోటు అని తెలిపారు. అంతేకాకుండా పాఠశాలలో విధులలో ఉన్నప్పుడు పాఠశాల లోని విద్యార్థులకు వివిధ రకాలైన స్పోర్ట్స్ గేమ్స్ నేర్పిస్తూ ఎన్నో రకాలుగా పోటీలలో విజేతలై పాఠశాలకే వన్నెతెచ్చారని వారు తెలిపారు.

## ప్రమాదకర ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన

కరేష్పాండెంట్ శంకర్ నాయుడు

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 18 సీమవార్త :** పట్టణంలోని లయోలా ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహి సేవలో భాగంగా స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం కింద సిద్దయ్యగుట్టలో గల లయోలా ప్రైవేట్ ఉన్నత పాఠశాలలో ప్రమాదకర ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ శంకర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యర్థ పదార్థాలతో కళాఖండాలను రూపొందించిన వైనం వారు అభినందించారు. వేస్టు పదార్థాలతో ఇటువంటి కళాఖండాలను రూపొందించడం నిజంగా అభినందించేదగ్గ విషయమని వారు తెలిపారు. కళ ఖండాలను ప్రదర్శించిన వారిలో విద్యార్థులు ప్రీతిక రెడ్డి, ప్రీతం నిహాల్ ,ఇతర విద్యార్థులు కలరని వారు తెలిపారు.



## నిమజ్జన్న వేడుకల్లో...300: మందికి అన్న ప్రసాదం సమకూర్పు.

.... టీడీపీ నేత నిమ్మల శ్రీధర్ ఔదార్యం.



**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గోరంట్ల పట్టణంలోని నేత కార్మికులు నివాసముండే చౌడేశ్వరి కాలనీలో వినాయకుని గుడి వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం లో నిమజ్జన వేడుకలను పురస్కరుచుకొని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నేత సామాజిక వర్గ నేత నిమ్మల శ్రీధర్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపం నిర్వాహకుల కోరిక మేరకు నిమ్మల శ్రీధర్ చౌడేశ్వరి కాలనీలోని వినాయకుని గుడి వద్ద దాదాపు 300 మందికి అన్న ప్రసాద కార్యక్రమాలు చేపట్టారు.ఈ నేపథ్యంలో వినాయకుని మండపంలో నిమ్మల శ్రీధర్ ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మండప నిర్వాహకులు నిమ్మల శ్రీధర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండప నిర్వాహకులు బండా మహేష్, అంబే సత్యనారాయణ, వట్టే లక్ష్మీనారాయణ, నాగరాజు, కురుబ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## గణపతి పూజల్లో....ఎంపీపీ నిమ్మల విద్యాధరణి

..... భగవద్గీత అందజేసిన వృషభ దేవుడు.



**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త** గోరంట్ల పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి వెనుక 4వ వార్డ్ లో ఏర్పాటు చేసిన సిద్ధి వినాయకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు వృషభ దేవుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన నిమ్మల విద్యాధరణకి తీర్థ ప్రసాదాల అందజేత అనంతరం పవిత్రమైన భగవద్గీతను ఆమెకు అందజేశారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున వినాయకుని పూజ కార్యక్రమం పాల్గొని తదుపరి అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో వృషభ దేవుడు, దేవాంగం నరేష్ వరసిద్ధి వినాయక యూత్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## వీఆర్ఏల దీక్షకు తిరుగుతున్న మద్దతు

....... ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఈ ఎఫ్ నేతల సంఘీభావం.



**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త** గ్రామ సహాయ సేవకుల ధర్నా కార్యక్రమం లో మద్దతుగా ఎం ఈ ఎఫ్ మరియు ఎంఆర్పిఎస్ మరియు ఎం ఎస్ పి అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. .. ఈ కార్యక్రమం లో ఎం ఈ ఎఫ్ నాయకులు వెంటనే ప్రభుత్వం స్పందించి టైమ్ స్కేల్ ప్రకటించాలని, ఏదో ఒక నిర్ణయం తీసుకోవడానికి ఆలస్యం అయ్యే పక్షంలో వెంటనే గౌరవ వేతనం 25 వేల రూపాయలు ప్రకటించి ఆదుకోవాలని, ఎటువంటి లీవ్ లు డి ఎ లు టి ఏ లు లేకుండా ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న 19,000 వేల కుటుంబాల అక్రందనను అర్థం చేసుకొని స్పందించాలని కోరుతూ రాబోయే పి ఆర్ సి లో గా తెలంగాణ లాగా విద్యార్హతని బట్టి వేతనం.. అవకాశం ఉన్న వీఆర్వో లు, నైట్ వాచ్ మెన్ వంటి పోస్టులను నామినీలకు ఇచ్చేలా చర్య తీసుకోవాలని కోరుతూ.. ఈ ఎఫ్ సీనియర్ నాయకులు పూజారి ఓబులేసు, ఎస్ వి రమణ , నగేష్, త్రివిక్రమ్, నరసింహులు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు కే ఎన్ బాబు, లక్ష్మయ్య, లక్ష్మీనారాయణలు, మునింద్ర, నరసింహులు, పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటిస్తే మనకు జ్వరాలు దూరం.

...బత్తలపల్లి తండాలో మలేరియా కలకలం

.....- సహాయ మలేరియా అధికారి లక్ష్మి నాయక్ పర్యటన.



**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త** సత్యసాయి జిల్లాలోని గోరంట్ల మండలం బత్తలపల్లి తండాలో ఒక మహిళకు మలేరియా సోకినట్లు నిర్ధారణ కావడంతో వైద్యారోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు.విషయం తెలుసుకున్న వెంటనే జిల్లా సహాయ మలేరియా అధికారి లక్ష్మి నాయక్ బృందంతో కలిసి శుక్రవారం తండాకు చేరుకుని పర్యటించారు. మలేరియా సోకిన మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అవసరమైన మందులు అందుతున్నాయా లేదా అని పరిశీలించి, పూర్తిగా కోలుకునే వరకు ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని ఆశా కార్యకర్తలకు సూచించారు.అనంతరం తండాలోని ఇళ్లను పరిశీలించిన అధికారి, దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారి సూచనలు:.. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి,నిద్రించే సమయంలో దోమతెరలు తప్పనిసరిగా వాడాలి, జ్వరం వస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్ష చేయించు కోవాలి.తండాలో ఫాగింగ్, దోమలార్వా నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో మలేరియా వ్యాప్తి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని లక్ష్మి నాయక్ తెలిపారు.వారి వెంట జిల్లా మలేరియా కార్యాలయం ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు హిందూపూర్ మలేరియా సుబ్యూనిట్ సూపర్ ?వైసర్ గంగాధర్, ఆరోగ్య కార్యకర్తలు చెన్నారెడ్డి, చెన్నకేశవ రెడ్డి ఎం ఎల్ హెచ్ పి రమ్య, ఏఎన్ఎం లక్ష్మి దేవీ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు వెంటనే 30% ఐ ఆర్ ప్రకటించి బకాయిలు చెల్లించాలి



**మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త** ఉపాధ్యాయులకు వెంటనే 30% అయ్యారు ప్రకటించి బకాయిలు చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని ఆగలి మండలం పి.బ్యాడగెర ఉన్నత పాఠశాల నందు జరిగిన ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ , జిల్లా కార్యదర్శి యంజారప్ప, నాయకులు నాగేంద్రప్ప, అగలి మండల ఏపీటీఎఫ్ అధ్యక్షులు కె నగేష్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కార్యదర్శులు నారాయణరెడ్డి, నయాబ్ రసూల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు వెంటనే 30% ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, వేతన సవరణ కమిటీ ని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం.



**పెనుకొండ సెప్టెంబర్ 18 సీమవార్త.** పట్టణంలో శుక్రవారం ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని శుక్రవారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో వినాయక విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. జై బోలో గణేష్ మహరాజ్ కి జై, గణపతి బొప్పా మోరియా అంటు పుర వీధుల రంగులు చల్లు కుంటూ చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమం లో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ నీటి సంరక్షణ దినోత్సవం.



**పెనుకొండ సెప్టెంబర్ 18 సీమవార్త.** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ నీటి పర్యవేక్షణ మరియు సంరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ కళాశాల లోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లచే నీటిని కాపాడు కోవడానికి మన భూమిపై ఉన్న ప్రతి చుక్క నీటిని విలువైంది గా భావిస్తున్నాను. నీటిని వృధాను పూర్తిగా అరికడతాను మరియు నా ఇంటి నుంచి నీటి పొదుపును ప్రారంభిస్తాను. నీటి కాలుష్యాన్ని నివారించడానికి చెరువులు నదులు మరియు భూగర్భ జలాలను కలుషితం చేయకుండా బాధ్యత వహిస్తాను నీటి ప్రాముఖ్యతను నలుగురికి తెలియజేస్తూ నీటి పర్యవేక్షణలో మరియు పరిరక్షణలో నా వంతు పాత్రను క్రియాశీలకంగా నిర్వహిస్తాను భావితరాల ఉనికి కోసం నీటిని పొదుపుగా వాడుతామని పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి ఓ లు హాఫీజ్, శివన్న,రవికుమార్ మరియు ఆర్ఆర్ సి జయప్రకాశ్ అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు వస్త్రాలు బహూకరించిన జి బి శివకుమార్ దంపతులు



**మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త** ఒసీనియర్ జర్నలిస్టు, వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, దళిత, సామాజిక ఉద్యమ కారుడు బి హెచ్ రాయుడు కుమార్తె హెచ్ శ్రీలత, అల్లుడు నాగేంద్ర బాబు వివాహం ఇటీవలనే జరిగిన సంగతి తెలిసిందే. ఈ శుభ సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ లో జి బి శివకుమార్ సతీమణి జ్యోతి, దంపతులు నూతన వధూవరులకు గుడిబండ లోని తమ స్వగృహంలో విందు భోజనం ఏర్పాటు చేసి నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా తమను ప్రత్యేకంగా ఇంటికి ఆహ్వానించిన జి బి శివకుమార్ దంపతులను హెచ్ శ్రీలత, నాగేంద్ర బాబు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ రాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి



**మడకశిర సెప్టెంబర్ 18 సీమ వార్త** సాయంకాలం వీఆర్ఏల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మడకశిర మండలం వీఆర్ఏల అధ్యక్షుడు బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు శివప్ప, నాగరాజు తదితరులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ పూజారి ముకుంద కు వినతిపత్రం సమర్పించారు . ఈ కార్యక్రమంలో మండలంలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో విషాదం.. చిన్నారి మృతి పట్ల మంత్రి దిగ్భ్రాంతి





**చిన్నారి కుటుంబానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఫోన్ ద్వారా పరామర్శ...**

**వినాయక నిమజ్జన ఊరేగింపులో విషాదం**

**క్షతగాత్రులను పరామర్శించిన హరీష్ బాబు**

**కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**చిన్నారి కుటుంబానికి అండగా నిలుస్తాం.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం**

**ధర్మవరం సెప్టెంబర్ 18 సీమవార్త :--** ధర్మవరం పట్టణంలోని శివనగర్ బ్రహ్మంగారి గుడి వద్ద శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జన ఊరేగింపులో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నిమజ్జనానికి వెళ్తున్న భక్తులపైకి ఓ ట్రాక్టర్ దూసుకెళ్లడంతో ఏడుగురు గాయపడగా, ఈ ఘటనలో తొమ్మిదేళ్ల చిన్నారి వర్షిత మృతి చెందింది. ఈ విషాద ఘటన సమాచారం అందుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వెంటనే ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను స్వయంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య చికిత్సపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకుని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి వర్షిత పార్థివదేహాన్ని సందర్శించి హరీష్ బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధలో తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారితో ఫోన్‌లో చిన్నారి కుటుంబ సభ్యులను మాట్లాడించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడి ఈ దుర్ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలు ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారి వెంట ఉంటుందని, తాము కూడా వారికి అండగా నిలుస్తామని ధైర్యం చెప్పారు. వినాయక నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హరీష్ బాబు తెలిపారు. ఇలాంటి దురదృష్టకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు, సంబంధిత అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ ప్రమాదానికి కారణమైన వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను హరీష్ బాబు కోరారు. బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటు లేకుండా చూస్తామని హరీష్ బాబు తెలిపారు. మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# పల్లె " పచ్చ " గా ఉండాలని...పల్లె పల్లెలో దీవెనలు.

**....నల్లమాడలో ఘనంగా పల్లె రఘునాథ్ రెడ్డి గారి 74 వ జన్మదిన వేడుక లు**

**.....మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో సంబరాలు.**

**నల్లమడ సెప్టెంబర్ 18 సీమ వార్త.** నల్లమాడ మండల కేంద్రంలోని మైలే రామచంద్ర ఇంటి వద్ద పల్లె రఘునాథ్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని జన్మదిన వేడుకలు ఘనంగా చేసుకున్నారు. మండల కన్వీనర్ మైలే శంకర్, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మాట్లాడుతూ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజా సంక్షేమమే ఊపిరిగా పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నవ శకానికి బాటలు వేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని, అందరూ బాగుండాలని కోరుకునే మానవతా మూర్తిగా విద్యావేత్తగా ప్రజా సేవకునిగా ఎందరో జీవితాలలో వెలుగు నింపిన గొప్ప సేవ మూర్తిగా అందరి మన్ననలు పొందుతూ ..మా ఆప్తులు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని, తెలుగుదేశం నాయకులు ముక్తకంఠంతో మా బాసు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, వారు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా గారి ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని, చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, శ్రీ వినాయకుని ఆశీస్సులు వల్ల రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నా మనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల కన్వీనర్ మైలే శంకర, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, పుట్ల రవీంద్ర, అరవింద్ బాబు,నాగే నాయక్, గంధోడి శ్రీరాములు, మైలే రామచంద్ర, చంద్రారెడ్డి, డీలర్లు సురేందర్ రెడ్డి, నరసింహులు, కనుముక్కల లక్ష్మన్న, మైలే మల్లికార్జున, గంగులప్ప, డి కేశవ, ఫీల్డ్ అసిస్టెంట్లు వలం కృష్ణయ్య, సూరి, సూర్యనారాయణ, త్రిమూర్తి, చిన్నబాబు, జనసేన మండల కన్వీనర్ మహేష్, బిజెపి రమేష్. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



## యువతకు బంగారు పునాదులు..!!

-మొదటిపేజీ తరువాయి

చేశారు. దీనిలో భాగంగా ఇటీవల ఏపీపీఎస్సీ ద్వారా 892 ఉద్యోగాలు, పోలీస్ డిపార్ట్ మెంట్ లో 2,050 పోస్టులు, అగ్నిమాక డిపార్ట్ మెంట్ లో 147 డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. మూడు వేల టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నారన్నారు. రాబోయే మూడేళ్లలో మూడు డీఎస్సీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇకపై ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువత బంగారు పునాదులు వేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

**నిరుద్యోగులను మోసగించిన జగన్**

ఏటా జాబ్ క్యాలెంటర్, డీఎస్సీ నిర్వహిస్తామంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మాట తప్పి నిరుద్యోగులను మోసగించారని మంత్రి సవిత మండిపడ్డారు. అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని అసమర్థుడు జగన్ అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మెగా డీఎస్సీని మంత్రి నారా లోకేశ్ ఎంతో పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా నిర్వహించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వడం ఓర్చుకోలేని జగన్... మెగా డీఎస్సీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**మాది జెన్ జీ పక్షపాతి ప్రభుత్వం**

అంతకుముందు మంత్రి సవిత... పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాల నిర్దేశించుకుని, వాటిని సాధించాలని సూచించారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం గర్వపడేలా ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అవసరం మేరకే సెల్ ఫోన్లు ఉపయోగించాలని తెలిపారు. నైపుణ్యం పోర్టల్ ను ఏర్పాటు చేసి అందులో ఉద్యోగ అవకాశాలు, స్కిల్ పెంచునే విధానాలను పొందుపర్చామని, తమది జెన్ జీ పక్షపాత ప్రభుత్వమని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక సమ్మె నోటీసు.

**....డిమాండ్లు పరిష్కరించాలంటూ తహశీల్దార్‌కు వినతి**



**డి.హీరేహాల్, సెప్టెంబర్ 18 సీమవార్త :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) జాయింట్ యాక్షన్ కమిటీ నిరవధిక సమ్మెకు నోటీసు ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం డి.హీరేహాల్ మండల తహశీల్దార్‌కు వీఆర్ఏ సంఘం నాయకులు సమ్మె నోటీసును అందజేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 15వ తేదీలోగా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకపోవడంతో సెప్టెంబర్ 16 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయించినట్లు నోటీసులో పేర్కొన్నారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించాలని, నామినల్ వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ వీఆర్ఏలుగా గుర్తించాలని వారు ప్రధానంగా డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని వీఆర్ఏలు కోరారు. కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువులకు... తోటి గురువుల సత్కారం.

**.... ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ యూనియన్ ఆధ్వర్యంలో 8 మంది అవార్డు గ్రహీతలకు సన్మానం.**






**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త.** గోరంట్ల మండలంలో 8 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆ అవార్డు గ్రహీతలకు తోటి ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా గోరంట్ల మండలం ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం ప్రత్యేక అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి చంద్ర , డీఈవో కార్యాలయ ఏ పీ ఓ జయరాం మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, గౌరవాధ్యక్షులు రామచంద్రప్ప, సూర్యనారాయణ రెడ్డి.ఆదినారాయణ,రవీంద్ర రెడ్డి, వెంకటేష్,సుధాకర్, ఓబులేసు.రమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు. ఈశ్వర్ ప్రసాద్ , జయసింహా రావు , సన్మాన గ్రహీతలు రామచంద్రప్ప, రవీంద్ర రెడ్డి.తనూజ్ కమార్ అనసూయ్మ, వెంకటనరసప్ప, ఈశ్వరెడ్డి,.హర్షవర్ధన్ రెడ్డి, రవీంద్రనాథ్ లకు యూనియన్ నాయకులు పూల మాలలు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు



**ధర్మవరం సెప్టెంబర్ 18 సీమవార్త :** రాష్ట్ర మేదరి సంగం ఆధ్వర్యంలో నాయకులు ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని దుర్గమ్మ ఆలయ సమీపములో మల్లాలమ్మ దేవి ఆలయంలో అమ్మవారి పూజారి హరి పట్టు వస్త్రాలు, వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ మేదరి సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఆలయం నుంచి పట్టణంలోని వివిధ కోడలీల ద్వారా ర్యాలీ నిర్వహించారు. తదుపరి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సూర్యనారాయణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ వద్దు-- వెదురే ముద్దు అంటూ నినాదాలు హోరెత్తించారు. పర్యావరణ హిత వెదురు వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని వారు గుర్తు చేశారు. ప్రభుత్వము కూడా ప్లాస్టిక్ను యుద్ధప్రాతిపతకాన రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సహకార దర్శి ముత్యాలప్ప రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగమోహన్, మల్లాలమ్మ, ఆలయ అభివృద్ధి కమిటీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, ఆదినారాయణ ,రామకృష్ణ, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ హితానికి మట్టి వినాయకుడి నిమజ్జనం......




**నంబులపూలకుంట, సెప్టెంబర్ 18 (సీమవార్త):** పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా నంబులపూలకుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీవాసులు మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించిన అనంతరం ఘనంగా నిమజ్జనం చేశారు. ప్రకృతికి ఎలాంటి హాని కలగకుండా మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ కాలనీవాసులు నిర్ణయించారు. మట్టితో తయారు చేసిన విగ్రహం నీటిలో సహజసిద్ధంగా కరిగిపోవడంతో పర్యావరణానికి ఎలాంటి ఆటంకం కలగదని, ప్రకృతి సహజ చక్రాన్ని కాపాడేందుకు మట్టి వినాయకుడి ప్రతిమను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహానికి సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు, భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శుక్రవారం నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. రైతన్నల సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా ఎద్దుల బండిపై మట్టి వినాయకుడిని ఊరేగిస్తూ కాలనీ నుంచి నిమజ్జన ప్రాంతం వరకు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాలనీవాసులు "గణేష్ మహారాజ్‌కి జై" అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు. భక్తుల నినాదాలతో నిమజ్జన ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటుతూ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేసి నిమజ్జనం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## విద్యాశాఖ అమలుపై... సెంట్రల్ ఎడ్యుకేషన్ టీం టూర్..!!






-మొదటిపేజీ తరువాయి
ఘనంగా స్వాగతం పలికారు.పాఠశాల ప్రొఫైల్, విద్యార్థుల నమోదు వివరాలను పరిశీలించిన అనంతరం గ్రంథాలయం, ఫిజిక్స్, బయాలజీ మరియు ఆధునిక స్టీమ్ ల్యాబ్‌లను తనిఖీ చేశారు.కేంద్ర ప్రభుత్వ పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో సమకూరిన ఆధునిక మౌలిక వసతులు, అభివృద్ధి పనుల వివరాలను 'ట్రాన్స్‌ఫార్మేషన్ గ్యాలరీ' ద్వారా ప్రదర్శించగా పరిశీలించారు. డిజిటల్ విద్య బోధనను పరిశీలిస్తూ 'క్లికర్ ఆధారిత మూల్యాంకనం'ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థులతో సంభాషించి, వారి విషయావగాహనను, అభ్యాస సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు.విద్యార్థులకు స్వయం ఉపాధి, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే వృత్తి విద్య / స్కిల్ ల్యాబ్, క్రీడా ప్రాంగణాలను పర్యవేక్షించారు.పర్యావరణ పరిరక్షణ మరియు జల సంరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన వర్షపు నీటి నిల్వ వ్యవస్థ కిచెన్ గార్డెన్‌లను పరిశీలించి, పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కేజీబీవీలో బాలికలకు అందుతున్న డిజిటల్ అసెస్మెంట్లు, పి.ఎ.ఎల్ ల్యాబ్‌ల పనితీరును పర్యవేక్షించారు. విద్యార్థినుల మానసిక వికాసం, ఏకాగ్రతను పెంచే 'బ్రెయిటర్ మైండ్స్' డెమో ప్రదర్శనను వీక్షించి, బాలికల ప్రతిభను అభినందించారు.ఆరోగ్య సంరక్షణలో భాగంగా హెల్త్ వర్కర్ సేవలు, శుభ్రమైన వాతావరణంలో వండి వారుస్తున్న మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు.బాలికల ఆత్మరక్షణ, శారీరక దృఢత్వం కోసం శిక్షణ ఇస్తున్న ఆత్మరక్షణ విద్యల విన్యాసాలు, యోగా మరియు విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవీంద్రనాథ్ రెడ్డి, అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్, సమగ్ర శిక్ష దేవానందరెడ్డి, అదనపు రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్,కె. శ్యాముల్ , ఆర్జేడీ, కడప,జి.క్రిస్టప్ప, జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీ సత్యసాయి జిల్లా మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ప్రమాణాలు, డిజిటల్ విద్య అమలు, మౌలిక వసతుల పట్ల కేంద్ర కార్యదర్శి టి.కె. అనీల్ కుమార్ తీవ్ర సంతృప్తి వ్యక్తం చేశారు.

## లోకేష్ పర్యటనకు తరలిరండి

-మొదటిపేజీ తరువాయి
చెన్నేకొత్తపల్లికి రానున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. రాప్తాడులో ర్యాలీ ఉంటుందని.. అలాగే పార్టీ కార్యకర్తల సమావేశం కూడా ఉంటుందన్నారు. ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహావిష్కరణ ఉన్న నేపథ్యంలో భారీగా తరలివస్తామని నాయకులు చెబుతున్నారన్నారు. రామగిరి మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు వచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నారన్నారు. దీనిపై నాయకులు చొరవ తీసుకుని పర్యటనకు వచ్చేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మంది రామగిరి నుంచే రావాలన్నారు. మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికి.. నియోజకవర్గంలో మన పార్టీ బలాన్ని చూపించాలని పిలుపునిచ్చారు.

## చావు బతుకులదాకా తెచ్చిన...
## రోడ్డుపై పడి ఉన్న సంచి.

....నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా.....ద్విచక్ర వాహనం బోల్తా.
... ఒకరి పరిస్థితి విషమం, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు.







**గోరంట్ల సెప్టెంబర్ 18 సీమ వార్త.** వినాయక నిమజ్జనం కోసం వెళితే రోడ్డుపై పడి ఉన్న ఒక సంచి ముగ్గురు యువకుల పాలిట శాపంగా మారి తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. నిమజ్జనం అనంతరం చిత్రస్తులు వద్ద నుంచి బైపాస్ మీదుగా ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఆ బైపాస్ రోడ్డులో పడి ఉన్న ఒక సంచి ఆ ద్విచక్ర వాహనం ముందు చక్రానికి చుట్టు కోవడంతో ఒకసారి అది చక్రవాహం అదుపుతప్పి డివైడర్ కు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు సంఘటన స్థలాన్ని బట్టి తెలుస్తోంది. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమాలను ముగించుకొని తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై ముగ్గురు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదంలో గోరంట్ల పట్టణానికి చెందిన హోటల్ యజమాని మేదర సూర్యనారాయణ కుమారుడు మేదర సాయికిరణ్ తీవ్ర గాయాల పరిస్థితి విషమంగా మారిందని వైద్యులు తెలిపారు. అలాగే ఈ సంఘటనలో పట్టణానికి చెందిన హోటల్ నిర్వాహకుడు ఈడిగ మల్లికార్జున్ కుమారుడు ఈడిగ చైతన్య సైతం తీవ్ర గాయాల పాలయ్యారు. అలాగే పట్టణం చెందిన రామకృష్ణ కుమారుడు మనోహర కు సైతం తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వీరిని హుటాహుటిన గోరట్ల ప్రభుత్వాసు దొరికి తరలించారు. అనంతరం తీవ్రంగా గాయపడ్డ సాయికిరణ్ బెంగళూరుకు, చైతన్యను అనంతపూర్ కు మనోహర్ ను హిందూపురం మెరుగైన వైద్యం కోసం తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు..

**ముగ్గురు విద్యుత్ శాఖ సిబ్బంది మృతి..**

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

**శంకరపట్నం :** కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివారులో జాతీయ రహదారిపై రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారు నిజామాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.

# మైనారిటీల అభివృద్ధి కోసం కృషి చేస్తాం..!!

-మొదటిపేజీ తరువాయి
పనిచేయాలని ఏపీ శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ సూచించారు.శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శు క్రవారం జిల్లాలో మైనారిటీల ప్రయోజనం కోసం చేపట్టిన సేవలలో రిజర్వేషన్ల అమలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి ఆయా శాఖల జిల్లా అధికారులతో శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్, సమీక్ష సమావేశం నిర్వహించగా, సమావేశంలో కమిటీ సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాంట్రాక్టర్ ఇసాక్ బాషా, సుందరపు విజయ్ కుమార్, వక్ఫ్ బోర్డ్ సిఈఓ ఖాజీ యాకుబ్ భాష, కమిటీ సెక్షన్ ఆఫీసర్ ఏ.వెంకటేశ్వర్లు, కమిటీ అసిస్టెంట్ సెక్రటరీ ఎం.ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ ఛైర్మన్ మహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, ఫలాలు వారి జనాభా ప్రాతిపదికన, నిబంధనలకు అనుగుణంగా గ్రౌండ్ లెవెల్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే అంశాలను పరిశీలించడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. రాబోయే 6 నుండి 8 నెలల కాలంలో ఒక లక్ష్యంతో కూడిన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసుకుని, అనంతపురం జిల్లాలో మైనారిటీల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు మరియు జిల్లా యంత్రాంగం సహకారంతో అనంతపురం జిల్లాను మైనారిటీ సంక్షేమ చర్యలలో ఒక మోడల్ సెంటర్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు.మైనారిటీల కోసం ప్రత్యేక స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆధ్వర్యంలో జిల్లాలో 2,172 ఎకరాల భూములు ఉండగా, అందులో 145 ఎకరాల వరకు ఆక్రమణలు ఉండగా, భూముల ఆక్రమణలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా అని, ఇక్కడ దాదాపు 3 లక్షలకు పైగా మైనారిటీల జనాభా కలిగి ఉందని, రెండు రోజులపాటు ఇక్కడ అనేకమైన సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు.
కమిటీ సభ్యులు కాంట్రాక్టర్ ఇసాక్ బాషా మాట్లాడుతూ మైనారిటీలలో పేదరికం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్నాయని, వాటిని అధిగమించడం కోసం అధికారులు, సిబ్బంది అందరూ బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం






ఉందన్నారు.
మైనారిటీల సంక్షేమానికి తోడ్పడాలి : కమిటీ సభ్యులు సుందరపు విజయ్ కుమార్..
-కమిటీ సభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కమిటీ ఏర్పడిన తర్వాత మొదటి అధికారిక పర్యటనగా అనంతపురం జిల్లాను ఎంచుకోవడం జరిగిందని, ఈ రెండు రోజుల పర్యటనలో జిల్లాలోని మైనారిటీల స్థితిగతులు, ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు, విద్యా సంబంధిత అంశాలపై విస్తృత సమీక్ష నిర్వహించామన్నారు. జిల్లాలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ ఫలాలను అర్హులైన తుది లబ్ధిదారుని వరకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కమిటీ తరఫున అవసరమైన అన్ని రకాల ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి మరియు నిధుల విడుదలకి తగిన మద్దతు అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో అధికారులందరూ మరింత అప్రమత్తంగా, బాధ్యతాయుతంగా పనిచేసి మైనారిటీల సంక్షేమానికి తోడ్పడాలన్నారు.జిల్లాలో మైనారిటీల సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో మైనారిటీల సంక్షేమం మరియు విద్యాభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. జిల్లా జనాభా సుమారు 25 లక్షలు కాగా, అందులో మైనారిటీ జనాభా సుమారు 2.5 లక్షలుగా ఉందన్నారు. సమీక్షల్లో ఎస్సి, ఎస్టి, బిసి వర్గాల అభివృద్ధిపై చర్చించినట్లే, మైనారిటీల సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. గత ఏడాదిన్నర కాలంలో ల్యాండ్ గ్రాంటింగ్, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను జిల్లా యంత్రాంగం మద్దతుతో వేగవంతం చేశామన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 'పిఎంజేవికే' పథకం కింద విద్యా వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతపురం హెడ్‌క్వార్టర్స్‌లో చదువుకోవడానికి అధిక సంఖ్యలో విద్యార్థులు వస్తున్నందున, ఇక్కడి కళాశాలల్లో హాస్టల్ వసతులు, తరగతి గదుల పెంపునకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మైనారిటీ జనాభా ఎక్కువగా ఉన్న మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు సమీపంలో హాస్టల్ వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. సమగ్ర శిక్ష, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు డిఈఓల సమన్వయంతో గత 6-7 నెలల కాలంలో రెండు విడతల్లో (మొదటి విడతలో 8, ఇటీవల మరో 7) పాఠశాలల ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి 'స్వచ్ఛ భారత్ మిషన్' నిధుల ద్వారా గత ఏడాదిలో జిల్లాలోని ఎస్సి, ఎస్టి, బిసి సంక్షేమ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో సుమారు 400 కి పైగా టాయిలెట్ బ్లాక్స్ మంజూరు చేయగా, ఇప్పటికే 250 కి పైగా పనులు పూర్తయ్యాయని, మైనారిటీ విద్యాసంస్థల్లో కూడా ఇదే రీతిలో మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రధాన మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రహరీ గోడల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, వైట్ వాషింగ్/రంగులు వేసే పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ సదుపాయాలన్నింటినీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం శాసనసభ మైనారిటీల సంక్షేమ కమిటీ చైర్మన్, సభ్యులను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బారెడ్డి, సీపీఓ బాలజీనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శైలజ, నగర పాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు, ఎస్డీసి ఆనంద్, ఎపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఓ కట్ట వెంకటేశ్వర్లు, డిఇఓ అయూబ్ హుస్సేన్, డ్వామా పిడి సలీమ్ భాష, పంచాయతీరాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాసరావు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, బిసి కార్పొరేషన్ ఈడి సుబ్రమణ్యం, ఎస్సి కార్పొరేషన్ ఈడి కుముద, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ-రేసు కేసులో
# కోర్టుకు హాజరైన కేటీఆర్, అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ మల్లేశ్వరరావు

**హైదరాబాద :** ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో నమోదైన కేసు విచారణకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లోని నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. ఆయనతో పాటు ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు కూడా న్యాయస్థానం ముందుకు వచ్చారు.గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ కోసం హెచ్ఎండీఏ నిధుల నుంచి సుమారు రూ. 55 కోట్లను విదేశీ సంస్థకు బదిలీ చేయడంపై ఏసీబీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎలాంటి ముందస్తు అనుమతులు పొందకుండా, ఆర్థిక నిబంధనలు, ప్రామాణిక విధివిధానాలను ఉల్లంఘించి ఈ నిధులను కేటాయించారనే ఆరోపణలతో దర్యాప్తు సంస్థ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఏసీబీ సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక కోర్టు, నిందితులకు ఇదివరకే సమన్లు జారీ చేసింది. గత విచారణ సమయంలో కేటీఆర్ వ్యక్తిగత కారణాల వల్ల మినహాయింపు కోరగా, విచారణ ఈనాటికి వాయిదా పడటంతో ఆయన ప్రత్యక్షంగా హాజరయ్యారు.

**కేటీఆర్ సిబ్బంది విచారణ: సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచండి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పీఏ, పీఆర్వోల విచారణకు సంబంధించిన కీలకమైన సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని సైఫాబాద్ పోలీసులను తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సెప్టెంబర్ 14న వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి వెళ్లిన సమయానికి సంబంధించిన ఫుటేజీని భద్రంగా ఉంచాలని జస్టిస్ టి. మాధవి దేవి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.సెప్టెంబర్ 7న అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న గందరగోళానికి సంబంధించి, సెప్టెంబర్ 14న కేటీఆర్ పర్సనల్ అసిస్టెంట్ కుంభా మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేశ్




మాణిక్యలను పోలీసులు విచారణకు పిలిచారు. అయితే, పోలీస్ స్టేషన్‌లో విచారణ జరుగుతున్న సమయంలో ముసుగులు ధరించిన కొందరు వ్యక్తులు తమపై ఆయుధాలతో దాడికి యత్నించారని, ఆ సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపిస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు.తమను మధ్యాహ్నం 2 గంటల వరకు వేచి ఉండేలా చేశారని, ఆ తర్వాత కొందరు వ్యక్తులు గుంపుగా విచారణ గదిలోకి ప్రవేశించి దుర్భాషలాడారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దాడి యత్నంపై ఫిర్యాదు చేసేందుకు పోలీసులు నిరాకరించారని కూడా ఆయన పేర్కొన్నారు.అయితే, ఈ ఆరోపణలను హోం శాఖ ప్రభుత్వ న్యాయవాది తోసిపుచ్చారు. ఇవన్నీ పచ్చి అబద్ధాలని ఆయన స్పష్టం చేశారు. ఓ కార్యక్రమానికి డీజే అనుమతి కోసం కొందరు వ్యక్తులు పోలీస్ స్టేషన్‌కు వచ్చారని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ఇప్పటికే ఫిర్యాదు నమోదైందని కోర్టుకు వివరించారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, పిటిషనర్లు తదుపరి విచారణకు హాజరైనప్పుడు వారికి తగిన రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని హోం సెక్రటరీ, డీజీపీ, హైదరాబాద్ పోలీస్ కమిషనర్, డీసీపీ, ఖైరతాబాద్ ఏసీపీలకు నోటీసులు జారీ చేసింది.

## గణనాధుడి లడ్డును కైవసం చేసుకున్న భక్తాగ్రేసరుడు నరేంద్ర ముదిరాజ్...

**రేణిగుంట:** భారతీయ సంస్కృతిలో వినాయక చవితి ఉత్సవాలకు ఉన్న విశిష్టత అంతా ఇంతా కాదు. విఘ్నేశ్వరుని పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక శోభతో ప్రతి వీధి కళకళలాడుతుంది. ఇక గణనాథుని నిమజ్జనానికి ముందు జరిగే లడ్డు వేలంపాట ఈ పండుగలో అత్యంత ఆసక్తికరమైన, భక్తిభరితమైన ఘట్టం. ఈ లడ్డును దక్కించుకోవడం కేవలం ఒక ఆచారమే కాదు, మహాభాగ్యంగా, ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించే దైవిక వరంగా భక్తులు భావిస్తారు. తిరుపతి ప్రాంతంలోని ప్రముఖ పారిశ్రామిక, చారిత్రక ప్రాంతమైన రేణిగుంట మండలం, గాజుల మండ్యం గ్రామంలో ఈ ఏడాది జరిగిన వినాయక చవితి మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగాయి. ఈ వేడుకల్లో భాగంగా మూడవ రోజు బుధవారం నిర్వహించిన గణాధుడి లడ్డు వేలంపాటలో స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఉత్సవాల్లో నరేంద్ర ముదిరాజ్ అత్యధికంగా 66 వేల రూపాయల భారీ మొత్తానికి గణనాథుడి లడ్డును కైవసం చేసుకుని భక్తిభావానికి నిలువెత్తు రూపంగా నిలిచారు.

**గాజుల మండ్యం లో వైభవంగా వినాయక చవితి మహోత్సవాలు..?**

రేణిగుంట మండలానికి తలమానికంగా ఉన్న గాజుల మండ్యం గ్రామంలో ఏటా వినాయక చవితి వేడుకలు అత్యంత ఘనంగా జరుగుతాయి. గ్రామ యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ఈ వేడుకలను కనులపండువగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా ఊరంతా పండగ వాతావరణం సంతరించుకుంది. ప్రతి రోజు రకరకాల పూజా కార్యక్రమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని పంచుతున్నారు.?ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు బుధవారం నిర్వహించిన కార్యక్రమాలలో ప్రధాన ఆకర్షణ గణనాథుని లడ్డు వేలంపాట. ఈ వేలంపాట కోసం గ్రామస్థులు, చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు ఉత్సాహంగా తరలివచ్చారు. దేవుని ప్రసాదమైన లడ్డును సొంతం చేసుకోవడానికి భక్తుల మధ్య పోటీ నెలకొంది. చివరికి అందరి అంచనాలను తలకిందులు చేస్తూ భక్తి పారవశ్యంతో నరేంద్ర ముదిరాజ్ అత్యధికంగా వేల రూపాయల రికార్డు ధరకు లడ్డును దక్కించుకున్నారు.

**ఉత్సవాల ముగింపు...**

గాజుల మండ్యం గ్రామంలో జరిగిన వినాయక చవితి వేడుకలు కేవలం పూజా కార్యక్రమాలు తోనే కాకుండా ప్రజల మధ్య ఐక్యతను భక్తి భావాన్ని పెంపొందించడంలో విజయవంతమయ్యాయి. నరేంద్ర ముదిరాజ్ లాంటి భక్తా గ్రేసరుల భాగస్వామ్యం ఉత్సవాల వైభవాలు మరింత ఇనుమడింపజే సింది.